ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ జూలై నెల 20-వ తేదీ, ఆదివారము

కథానిక

చపక్రిందనీళ్లు

శ్రీ కందుకూరి లింగరాజు

ఆ రోజు ఉత్తరాల్లో బ్రాత్తి వ్రాత గల వుత్తరం రావడం రామారావుకి ఆశ్చర్యం కల్గించింది. పైవ్రాతను బట్టి యెవరు యెక్కడనుండి అనిఆలోచించిమాచేడు కాని అంతు చిక్కలేదు. ముద్రలో కనిపించే కవపడు పట్టు విజయవాడ అని వుంది. తీరా వుత్తరం అక్కడనుంచి తనకు వ్రాసే వారెవరూ లేనేలేరు. అక్కడ చదువుకున్న రోజులలో అక్కడైనా అయిదారేండ్లు కడిచిపోయిందికూడా. తనకి దగ్గరగా వచ్చినవారు లేరు. స్నేహితులుగా నిల్చిపోయినవారు కన్పించలేదు. ఉత్తరాన్ని మరోసారి చూచేడు.

ఇంతసేపు యెవరా అని ఆలోచించి సందుకు అతనికి నవ్వు వచ్చింది, సిగ్గు వేసింది. తీరా ఆ వుత్తరం అతనిది కాకపోవడం పైగా తనభార్య సీతమ్మది కావడం మరింత క్రుంగదీసింది.

అసలు సీతమ్మకి ఇక పదిహేను, ఇరవై రోజులలో ఘోషా ఆస్పత్రికి తీసుకువెళ్లి తీరాలన్న కారణం అతన్ని అమ్మకి దూరాన వున్న ఒదినకి వుత్తరాలు వ్రాయించింది. ఆ వార్త దగ్గరనుంచి యేమైన వుత్తరం వొస్తుందేమో అని రోజూ చూడ్డం నిన్నటి నుంచి వెనక్కు వెళ్ళడం, ముందుయెల్లా అన్న ఆలోచనతో భయం, రెంగ క్రుంగతీసేస్తూనే వుంది. అల్లా రోజూ వొస్తూనే వున్నాడు. వెళ్ళుతూనే కాళ్ళీడ్చుకుంటూనే వున్నాడు.

కాని ఆ రోజు వుత్తరం తనకి కాకపోయిన తన భార్య యెవరికైనా ఉత్తరం వ్రాసిందా? వాళ్ళు వొస్తాన్నారా? ఈ కష్టకాలంలో ఆదుకుంటామన్నారా? అన్న ఆశలు కల్పించింది. రామారావుకి ఆ వచ్చే అస్పత్రిఖర్చుతీరిన తర్వాత మొట్టమొదటిది అప్పుడెంతో అండోళనగానే వుంది. అదే రెండవదో మూడవదో అయి వుంటే యింత ఆదుర్దా లేకుండానే వుండేది.

ఏమైనా ఆ వుత్తరం చింపుదామను కున్నాడు. తన తలకాయంతా బ్రద్దలు చేసుకుంటే ఆ పై వ్రాత కొన్నాళ్లు తనకు తెలిసివున్నట్లుగా తట్టింది. ఇల్లాయెన్నో ఆర్థిక ముందిరకే రోసింది కాని అత్త 'ఆ వుత్తరం నీది కాదోయి' అని చెప్పేటప్పటికి రిక్షాయెక్కి తోరుగానే ఇంటికి వచ్చేసేడు.

మామూలు రోజుల్లో యేదైనా వుత్తరం సీతమ్మకు వచ్చిందంటే కాస్త కలకలం లేందే యీ చప్పే వారు కాదు. కాని లోపల కుదుటపడ్డాక్కి ప్రయత్నించే అత్త వప్పుతూనే యిప్పుడు చేసింది. చదువుతున్నంతసేపు యేం చెప్పుతుందో అని అల్లాగ ఆర్తితో యెదురుచూచేడు.

అరుపేజీలవు త్తరం సాంతంగా చదివేవరకు తమ వుండబట్టలేకపోయాడు. ఎంతకీ అతడూ! యెవరు వ్రాసేరో పోనీ చెప్పకూడదా! ఆ డాక్టరు అంతా...ఆ రోపంకూడా రాసే వచ్చింది...అయితాము; అదుకు తామ అనుకున్నా అనలేకపోయాడు. తన అమ్మ, ఒదిన ఒక్కరైనా వొస్తారని వ్రాయ మందుకు తిట్టుకున్నాడు. ప్రక్కనున్న పొమ్ముల పుస్తకము తీసేడు. తీసి తియ్యగానే చంటిపిల్లలకు ప్రాకులు, తువ్వాళ్ళు, పొడుగు వున్న ప్రకటన కన్పించింది. కేపటి మండి తిన్నకోటాలు వొచ్చి కాపోలు ఇవన్నీ...అయినా తన కు చిన్నతితంలోంచి...? ఏదో ఆలోచనలు ఒచ్చేయి.

'ఏమండోయి...సావిత్రి వుత్తరం వ్రాసింది ఓ వారం రోజులలో ఒస్తాందిట...మాకు సహాయంగా ఉంటుంది. నేనే రమ్మని వ్రాసేను' పంతోషంతో పొంగిపోయేటట్టు అయ్యింది. సావిత్రి! సావిత్రి! ఎన్నిగా కురుమట్టంగా మగాడి గొంతుకతో అందంగా వుంటే సావిత్రి!!! ఆ ముక్క విని యెంతో సంతోషిస్తాడనుకున్న సీతమ్మ హృదయం కనక్కుపోకింది. తెలియనట్టుగానే వుండిపోయింది. ఆయన కూర్చోబోతూ...ఆయన స్మృతి తెచ్చుకుంటూ చేసిన ప్రయత్నమున్నూ. తి రామారావుకు కొన్ని క్షణాల క్రితము జరిగిన ఘట్టాలన్నీ జ్ఞాపకం లోపలే పొంగిపోయింది. కాని రామారావు తాత్కాలిక కృతజ్ఞత అణగ్గానే తాను చదివినకాలపు పుస్తకాల్లో యే చాప్టరులో అంకాన్ని అర్థం చేసుకోవాలి అన్న ఆలోచనలోపడ్డాడు.

సావిత్రి రావడంతోటి ఇల్లంతా మారిపోయింది. ఇదివరకటిలా చిందరవందరగావుండకి పుస్తకాలు, అలుక్కుపోయిన పేపర్లు, అన్ని పరిగమలుపిద్దుకున్నాయి. కిటికీలకుకర్టెన్‌లు, బల్లమీద వెక్కటి గులాబీపువ్వులు కుట్టిన క్లాత్, కుర్చీలతల్లకి టోపీలుఅన్నీను వచ్చేసేయి...

రోజు రోజుకు రామారావు యేదో మార్పు యింట్లోను చూస్తూనేయున్నాడు. ఆఫిస్కి తెల్లవారగట్టకూడా మారేవ్. అపలుకచ్చినవప్పటినుంచి యిన్నాళ్ళు సావిత్రి ఎక్కడ వుంటోంది? ఏం చేస్తోంది?అని ఆ రకపడ తర్వ ఘట్టాల్లో కొన్నైనా తెలుసుకోవాలని కోర్కె వచ్చింది. కాని నిరుగ్గానడిగినూ లేక పోయాడు. ఒకోజు సావిత్రిభర్త ఆ ఊళ్ళో పెద్దకుద్యోగి... అని మాత్రం సీతమ్మ అంది.

ఆదివారం సీతమ్మను ఘోషా ఆస్పత్రి లో యిచ్చిరావళ్ళి చెప్పించి తచ్చారు. సీతమ్మలేని ఇంట్లో ఆరోజు వ కాలెట్టడం వలితిగానే కన్పించింది. వంట, కాఫీ, భోజనంఅంతా సావిత్రే అందుకుంది. సావిత్రిచేతి పాకం సీతమ్మను మరిపించేటట్టు వుండడం, అన్ని పదుపాయాలు సక్రమంగానే ఆరకడం రామారావుకుకష్టంగ్రహించేది. ఆ కష్టకాలంలో తన పదనెని, తిల్లిని తిట్టేడు. ఆ రోజుల్లో ఇంటిఖర్చుల కోసం ఒకదమ్మిడి అడక్కుండా పాలించడం ఆశ్చర్యం కల్గించింది. రోజు తను బ్యాంకునుంచి వచ్చేటప్పటికి యేవో బజారుసరుకులు కూరలు కావాలి అని చెప్పనిరోజు సీతమ్మ లేదు. మరి సావిత్రి.....

ఒకోజు వుండబట్టలేక అడిగితే నవ్వి పూరుకుంది.....

ఏదో సమయంలో సావిత్రి రోజూ తనకి అదో మీ స్తరుగా చూస్తూవుండడం, యెల్లాగో కూట్లాడ్డం ఒడ్డించేటప్పుడు, ప్రతిరోజూ ఆకాలేక రోజుల్లో పంగతులు యెత్తడం; ఇద్దరంకలిసి సినిమాలకు వెళ్ళడం, హోటళ్ళలో తినడం యివన్నీ ప్రసంగం తెచ్చిన వేదే. ఒడ్డించేటప్పుడు సావిత్రి చేసే హంగామా, అందచందాలు అన్నీ మర్చిపోకుండా దేనినో అన్నట్టు రోజూ రామారావుని కదిపేది కేపేది కాని...అన్నం తింటున్నప్పుడు కాని రామారావుకు ఆకలేతనిపించేదికాదు. ఎంతతక్కువ తీరం తెచ్చుకుంటున్నా, సీతమ్మలేకపోవడంవల్ల హోటల్లోనే కాలం గడపడానికి తియారయ్యేవాడు కాని ఇల్లా ఖర్చుకిబ్బు అడక్కుండా అత్తారింటికి అల్లుడి మర్యాదలు స్వీకరించడం కష్టం, బాధకల్గించేది. అసలు సావిత్రి యెందుకు రావాలి? తాయింటికి ఇంత త్యాగం చెయ్యడానికి కారణం! అవగాహన కాలేకపోతున్నాయి.

ఆరాత్రి పడ్డన్నా సినిమాకు తీసుకుని వెళ్లింది. వస్తూనే 'ప్రేమించడం స్త్రీకి హక్కు' దాన్ని మగాళ్లు నిలుపుకోలేరు' అనరుసలో సావిత్రి మాట్లాడింది. ఆమాట్లాడినంతసేపురామారావుకు తేళ్లు జెర్రెలు పాకినట్టే అయ్యింది. సీతమ్మలేకపోవటను అదమగా తీసుకొని సావిత్రి...ఆలోచించడం మొదలుపెట్టి... నిద్రపోయాడు.

పుట్టబోయే పిల్లాడి కని సావిత్రి రెండుజెర్సీ ఫ్రాకులు, స్టాకింగ్సులు, బుట్టీస్ తువ్వాళ్లు కొంది. రామారావు యివంతా చూచి, 'ఏమిటన్నాడు' కంఠం ఆదోమాదిరిగా పెట్టి. 'నాకుపిల్లలు కావా'లని వుంది అంది.అంతే మరి మాట్లాడనే లేకపోయాడు.

అనుకోకుండానే ఆరాత్రి సీతమ్మకు చాలా జబ్బుచెయ్యడం, హార్ట్‌అటాక్‌లో విడ్డిను పైకి తియ్యడం, అక్కరకు రాకపోవడం జరిగేయి. రామారావు దాంతో 'మనిషే అవలేకపోయేడు.

ఇంటికి తీసుకుని వచ్చిన తర్వాత సీతమ్మ మంచంమీంచి లేవలేని స్థితిలో కాపటం సావిత్రికి రాజ్యం ఏలినట్టే అయ్యింది. ఆసమయంలో నిజంగా ఆమెంతో త్యాగం చేసింది.అతనికు కాలకృత్యాలు కూడా పక్కనే చేయించే యేర్పాటు చేసింది. తిప్పి దారి దిగకపోతే 'నాలా నిరపట్టి వున్నావు. కదలకు అని భయం చేప్పేది. దానికి సీతమ్మ పూర్తిగా లొంగిపోయింది.

రామారావుకు రోజూ బ్యాంకుకు వెళ్లిపోయిన తర్వాత ఇంటిదగ్గర యేం జరుగుతుందో తెలియకపోయినా, రెండో కాలతీరం పుచ్చుకున్నా ఇంకాసీతమ్మ లేచి తిరగకపోవడంలో వుంటే జబ్బు తెలియకపోయింది. అవిడ్డి పోయింది అని విచారిస్తోందేమో అని భయపడ్డాడు. కాని సావిత్రివర్యులు యింకా ఎంతకాలము చేయించుకోగలదు అన్న బాధమాత్రము యిక్కువైంది. సావిత్రి నిజంగా తన్ని అడక్కుండా సంసారానికి ఇంకొయితర ఖర్చులు భరిస్తూనే వాకిరి చెస్తోంది. ఇలాంటి ఖరీక వాతావరణం తనకు వచ్చేతీరంలో తెమ్మళేలేదు.

ఆరోజుల్లోనే సి. ఎ. పరీక్షలు వచ్చేయి. హ్యాపియే కేతం హెచ్చవుతుందన్న ఆశతో రామారావు రాత్రిళ్లు చదవడం మొదలు పెట్టేడు. రోజూ పన్నెండుదాటింతర్వాతకూడ చదవడం చూచి సీతమ్మమాటలు వినిపించేయి... నన్ను పడుకోనియ్యరేమిటి! ఇంట్లో దీపము వుంటే నిద్రపట్టడం లేదు.

మా చెస్తా సీతా! తెలియక తేలేయింది. కేపటినుంచి భ్యాంకులో అయినా రాత్రిళ్లు చదువుకుంటూ!... అన్నాడు.

"అయినా నిన్ను డాక్టరుగారిని అడిగితే ఈపాటికే నువ్వు లేచి తిరగాలే అన్నాడు మరి..." ఇంకపైన చెప్పలేక పోయాడు.

"సావిత్రి వాకు ఇంకా లేచితిరిగే బలం రాలేదంది" "నిజమే...సావిత్రి చేసే పోషణలు జాగ్రత్తలు అన్నీ కుచాలిప్పకుండా పడితే నువ్వు అనలు తిరిగలే లేచి తిరగలవా? అని అనుమానం తడుతోంది..." "మంచివారే. సావిత్రి హృదయం తెలుసు కోలేక పోతున్నాడు. ఆఖరికి చెయ్యి అక్కడినుంచి ఇక్కడికి కదలనివ్వడు. కాలు కదపనివ్వడు...ఎంత జాగ్రత్త"

రోజురోజుకు సీతమ్మ సావిత్రి చేతులలోతోలుబొమ్మయి పోతోంది. నూరిపోతోంది. తనయిదివరకు సీతమ్మ కాపికాదని, తన్ను అరాధించే అరాధింపబడే దేవతలా అవుతుందా అన్న బాధ రామారావుని పీక్కుతినటం మొదలు పెట్టింది.

నిజమే.నువ్వు లేచి తిరగాలని నువ్వు మాట్లాడుకొని రెండు నెలలైంది. ఆరోగ్యం గా నువ్వు రోజులోనా వాలన్న ఆశే నాకువుంది. లేకకాదు... కాని సావిత్రి నీ దగ్గర నుంచి యేదో అమూల్య వస్తువు లాక్కోవాలని ప్రయత్నిస్తోంది..." ఇక పైని చెప్పనివ్వకుండానే.

"సావిత్రి గురించి మీరు వాకు చెప్పవక్కర్లేదు. అయినా వాకిష్టము విద్రవిస్తోంది... వద్దండి" అనేసింది సీతమ్మ. గుప్పుక్కుమని చిన్న పుచ్చుకున్నాడు. ఆ గది గుమ్మందాటి బయటకు వచ్చినవుడు ప్రక్క గదిలో ఎవరో నవ్వినట్టు తెలియనంతలో, పట్టరాని కోపంతో 'వాయిల్లో వాకి స్థలం లేదూ...అనుకుంటూనే వెళ్లేసు...

* * *

రోజూ రామారావు ఇంట్కి వచ్చేటప్పటికి యేదో కొత్తగా కనిపించింది. ఎప్పుడు రాని సావిత్రి యెదురుగా వస్తూనే కోటుపుచ్చుకోవడం ఆశ్చర్యం వేసింది. ఎల్లా ఇవ్వడమా అని అన్న సంశయం వ్రాకివా కచ్చుకోలేక మధన పడ్డాడు.

సీతమ్మ గదిలో టేబిల్ పైన ఫలహారాలు అన్నీ అమర్చబడ్డం పైగా తిమిల పాకులు అన్నీ సంసిద్ధం. ఇవన్నీ ఎందుకు పెట్టబడ్డాయో తెలియలేక పోయింది..

అంతే దూరంలో వుండగానే సీతమ్మ 'రండి యివ్వాళ్ల...సావిత్రి పుట్టిన రోజట...ప్రతి సంవత్సరము అలవాటుట కూర్చోండి'... అని నవ్వుతూనే అంటూ "ఇంకోటి కూడా వుంది"...

ఆకేమిటో రామారావుకి పాలుపోలేదు. సావిత్రి ఆ సమయంలో లోపలికి వస్తూనే రెండు ప్యాకెట్టులు తీసుకొస్తూ 'ఇది నాపుట్టినరోజు బహుమతి మీ దంపతుల్కి' అంది.

ఆశ్చర్యపడ్డాడు. తెలియకుండానే వుంది యిందులోని అర్థం...విప్పింది. అందులో ఓ ఖరీదైన కాశ్మీరీ పాందూరు చాపున్నూ. అది చూచి నవ్వడు రామారావుకి తిలతీసినట్టు అయింది. కనీసం రెండు మూడు కెలల తీరం ఖరీదైన వుంటాయి. సావిత్రి ఏ రోజూనా చుట్టం కాదు పరాయివనిషి, ఎక్కడో తనభార్యకు రెండు మూడు క్లాసులలో స్నేహితురాలు. రెండు నెలలు చాకిరి చెయ్యడం, పైగా ఇలాంటిబహుమతులుతిమధరించవలసిదే అయ్యింది. ప్రక్కలో బల్లెం, యింటి క్రింద పుట్టలాగ అయ్యింది. ఇన్నాళ్లు ఎలాగో భరించాడు...భార్య... సీతమ్మ.

ఒక్కటి సీతమ్మని మాత్రం తన భార్య కాకుండా సావిత్రి చేసింది. ఆ జన్మాంతరము కాలు, చేయికదల్చలేని జబ్బుమనిషిగా, బలహీనురాలుగా చేసింది. సీతమ్మకి లు బొమ్మలు, మరయంత్రంలా, క్రిములాగా తయారైంది. హృదయంలో మండిపోయే దావుగా పంఘటనలన్నీ అదిమితో వ్యక్తీకరణం చేసుకోవాలనుకున్నాడు. సావిత్రికి తను కృతజ్ఞత కాకి అయినా ఏమిటో అది కృతిఘ్నత క్రింద తియ్యరైకూర్చుంది.

సావిత్రి వచ్చినప్పటినుంచి చూస్తువేవున్నాడు ఎలాగైనా తనవితిలోంచి సీతమ్మని తరిమేసి ఆక్రమించుకోవాలని చూస్తోంది. ఆఖరికి ప్రొద్దులలేచిన మొదలు సినిమాలకు వెళ్ళ, వలపు కబుర్లు చెప్పడం, ఉద్రేకం కల్గించేటట్లు వళ్లు విరకడం చేతులు తగిలించడం Flirting అంతా చూస్తూనే వున్నాడు. ఎందుకో తను బలికాకేశ పోతున్నాడు. అదంతా ఓ అగ్నిపర్వతంలాగ వుండిపోయింది. సీతమ్మ సావిత్రిని దేవతలా ఆరాధించడం మరింత పాడిచెస్తోంది. రక్తం త్రాగేస్తోంది.

ఇవన్నీ యెందుకు సీతా! నన్ను న్యూనతగా చెయ్యడానికేనా! నేను కాని లేని నన్ను తిలవరంపుపర్చడానికే కదా! నువ్వు ఆలోచించావా! ఇన్ని రోజులనుంచి సావిత్రి...అనగ్గలేదు.

"సావిత్రి పుట్టింట్లోకూడా దాని పర్దాలోపం అది కాని పెట్టింది...ఎంతమంచి హృదయం"...సీతమ్మకు అతని మాటల్లో బాధ కన్పించనేలేదు.

"మంచి హృదయం! ఆ! చాలా మంచి హృదయం!!! ఇన్నాళ్ళనుండి సావిత్రి నిన్ను యిలాఎందుకుపనికిరాని రోగిష్టిదానిలాగా చెసి నాకు దూరం చేసి తను నన్ను ఆక్రమించుకోవాలని చూస్తోంది. ఇంట్లో నువ్వువున్నప్పుడు లేవప్పుడు చేసే పోగంపనులన్నీ కని పెట్టలేకుండా వున్నాను. నిన్ను జబ్బు మనిషిని కాలు కదల్చలేనన్ని మట్టు యెక్కించి, ఆడించాలని ప్రయత్నిస్తూనేయుంది." ఆ కోపంతో, ఆక్రోశంతో అతనికి మాటలు తడబడ్డాయి.

సావిత్రిని మీరు అవపరంగా మాటలంటూన్నారు. సావిత్రి అలాంటి మనిషికాదు మీరు పొరబడ్డారు. నాకు ఎంత నాకిరి చేస్తూన్నదో...చూడటంలేదు... నేను దాని చేతుల్లో కీలుబొమ్మనేమి అవలేదు. నిజంగా నీరసం వుండబట్టే"...

నీరసం... ఆ! అది జన్మాంతరం వుంటుంది. సావిత్రి నీ యెదురుగా వున్నంతకాలం వుంటుంది. డాక్టరుకు తెలియని నీరసం వుంటుందా! పెళ్లాన్నుంచే నీరసం వుంటుంది! పెళ్లాన్ని మీ దంపతుల్కి"

వారఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు

జూలై 20–వ తేదీ మొదలు 26 వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి కుజులు (కటకం) శుక్రుడు (తుల) బుధుడు (సింహం) గురువు (మేషం) శని (కన్య) రాహువు (మకరం). చంద్రుడు (మిథున, కటక, సింహ, కన్యల్లో.)

రాశ్యంతర గ్రహయోగములు

20 శని చంద్ర 28 కుజ చంద్ర, సభ చంద్ర (కేంద్రం) 20 శుక్ర చంద్ర 26 గురు చంద్ర (కోణం) 24 బుధ చంద్ర (యుతి) 24 శుక్ర శని 25 కుజ చంద్ర (అతికాదకం).

మార్కెటు మార్పులు

పండి – బంగారాలూ – వాటాలూ అమ్మదాలూ గమనించి 21 ముగింపుకు లోగా కొనడం మంచిది. క్రమిదాలు హెచ్చే సూచనలున్నవి.

మిలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1–వ పాదం)

ఈ వారంలో గ్రహబలం అనుకూలంగా లేదు. వాతావరణస్థితి పరిగా యుండనందువల్ల ఉష్ణాధిక్యతా బలహీనంవల్ల వ్యాపారవృత్తులు ఉత్సాహంతో జరుపలేరు. స్పెక్యులేషన్ పెట్టుబడులూ ఆస్తిమార్పులూ తూచుకొనడం అవసరం. ఎవరికీ చేబదుళ్లు-పెట్టుబడులు పెట్టవద్దు, వారాంతంలో పరిస్థితులు కొంత లాభించకలవు. చిన్న ప్రయాణం. బంధు మిత్రులను కలవడం జరుగుతుంది.

వృషభం (కృత్తిక, 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో మీ వృత్తి యుద్యమ పరిస్థితులు గత వారంలోకన్నా కొంత మేలుగా యుంటవి. వ్యవహారాల్లో ధైర్యంగా ప్రవర్తించడంవల్ల పైపడిన చిక్కులు తప్పించుకొనకలుగుతారు. ఆరోగ్యాభివృద్ధి కలుగుతుంది. 20, 21 ల్లో ఓర్పు అవసరం ఇరుగుపొరుగువల్ల మనస్సునకు అసంతృప్తి కలుగుతుంది. 23, 26 ల్లో పెట్టుబడులూ నూతనయత్నం లాభించకలవు. శుభ ప్రస్తావనలలో నిర్ణయం కలుగుతుంది. వారాంతంలో పెట్టుబడులూ–పేకాటలూ లాభించవు. ఆరోగ్యం తిన్నగా యుండదు.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో గురుబలం లేదు. మనస్సు నిలకడగా యుండదు. ఇతరుల వల్ల హఠాత్తుగా పనులకు పరిస్థితులు కలుగుతవి. ఆరోగ్యం గతివారంలో లాగే యుంటుంది. సంఘపరిస్థితులు తిరుగుముగా యుండడంవల్ల వీలైనంతవరకు దూరంగా యుండడం మంచిది. 20, 21 ల్లో మిత్రులతో కులాసాగా కాలం గడుస్తుంది. పరిష్కారాలకూ నూతన యత్నానికి 24, 25, 26 అనుకూలం.

కర్కాటకం (పునర్వసు 4 పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో గ్రహస్థితి మిశ్రమ ఫలితాన్నే సూచిస్తుంది. 20, 21 ల్లో విశ్రాంతి అవసరం. డబ్బు పొరపాట్లు ఎక్కువగా యుంటవి. మోసపోకుండా చిక్కులలో తగిలించి హాని చేసే వారిని కలుస్తారు. గమనించి దూరంగా యుండండి. 22, 23 చిన్న ప్రయాణం. బంధుమిత్రులవల్ల సంతోషం కలుగుతుంది. 24, 25, 26 ల్లో కుటుంబంలో ఎవరికో యొకరికి అస్వస్థత కలుగుతుంది. పొరపాట్లూ ఖర్చులూ ఎక్కువ.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ఈ వారంలో గ్రహబలం గతవారంలో కన్నా మేలుగా యుంటుంది. గత ఆదివారాల్లో సాధించలేని కొన్ని కార్యాలు సాధించ కలుగుతారు. ఆరోగ్యాభివృద్ధి కలుగుతుంది. అయినా కుటుంబ, ఆర్థిక, వ్యవహారాలను అతిజాగ్రత్తగా చూచుకొనడం అవసరం. ఎవరికీ చేబదుళ్లు-పెట్టుబడులు పెట్టవద్దు, వారాంతంలో పరిష్కారాలు కొంత లాభించకలవు. చిన్న ప్రయాణం. బంధు మిత్రులను కలవడం జరుగుతుంది.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో కొన్ని మాసాలుగా తగ్గిన ఆరోగ్యం మరల దారితప్పే సూచనలు అగపడుతవి. చిక్కులలో నుండి బయటపడగలరనే ధైర్యం కలుగుతుంది. మీ ఆలోచనా-శ్రేయోభిలాషులను గురించి ఏ ఆతురతకూడా తగ్గుతుంది. కొలం ఎప్పుడూ ఒకటే మాదిరిగా యుంటుందని అనుకోనవద్దు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల్లో తాత్కాలికంగా సుముఖత అగపడకపోయినా త్వరలో శుభస్థితి కలుగుతుందనే ధైర్యం పొందుతారు. 22, 23 ప్రయాణానికి మాటవయత్నానికి మంచివి.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో ముఖ్య గ్రహబలం మీకు అనుకూలంగా యుంది. సంఘవ్యవహారాల్లో మరికొంత ముంగుకు పోకలుగుతారు. మీ ఉద్యమంలో పేరు ప్రఖ్యాతులు పెరిగే సూచనలున్నవి. కుటుంబంలో శుభ కార్యాలను గురించి ప్రస్తావనలు జరుగుతవి. ఆరోగ్యం గత వారంలోకన్నా మెరుగుగా యుంటుంది. అయినా జాగ్రత్త కలిగియుండడం అవసరం. 22, 23 ప్రయాణానికి ముఖ్యులను కలవడానికి 24, 25 పెట్టుబడులకూ అనుకూలం.

వృశ్చికం (విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో 24 ఉదయం వరకూ వృత్తి ఉద్యమపరిస్థితులు కొంత కంగారు కలిగించేవిగా యుంటవి. వాటి మిత్రులు పనిపడిలో మార్పులు గమనించకలుగుతారు. ఆరోగ్యంలో కొంత మార్పులు అగపడుతవి. ఇతరుల జరిగిన మార్పులవల్ల విశ్రాంతి కొంత తగ్గుతుంది. ఖర్చులు పెరుగుతవి. సంఘ పరిస్థితులు తృప్తిని కలిగించకలవు. 24 నుండి ఆరోగ్యాభివృద్ధి కలుగుతుంది. 24, 25, 26 ల్లో ప్రయాణం మూతన యత్నం లాభించకలవు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, 1 వ పాదం)

ఈ వారంలో మీ వృత్తి ఉద్యమాల్లో అనుకూల మార్పులు కలుగుతవి. 20, 21 ల్లో శ్రమనుకలిగించే బంధువులను కలుస్తారు. ప్రయాణం జరుపవలసివస్తే డబ్బూ సామానులను జాగ్రత్తగా యుంచుకొనవలసియుంటుంది. వ్యాపారవృత్తుల్లో ముఖ్య కార్యక్రమం సరిగా సాగదు. పెట్టుబడులు పరిష్కారాలను పైవారానికి మార్చుకొనడం మంచిది. ఆరోగ్యం నిలకడగా యుంటుంది.

మకరం (ఉత్తరాషాఢ, 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2,)

ఈ వారంలో గ్రహమార్పులు యిరుచుమంచు గతవారంలో లాగే మిశ్రమఫలితంలో కూడియుంటవి. 20, 21 ల్లో మిత్రులూ బంధువులతో కాలంగడుస్తుంది. శుభపుణ్యకార్యాలు నిర్ణయం ప్రకారం జరుపుతారు. 22, 23 ల్లో తలపెట్టిన ప్రయాణం జరుగుతుంది. పెట్టుబడులూ నూతన యత్నం లాభించకలవు. 24, 25, 26 ల్లో వారం భించి కేనీ లాభికరంగా ముగించలేరు. స్పెక్యులేషన్ కొంత లాభించకలవు.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో రవి బుధులు మాత్రం అనుకూలురు. పరిస్థితులు గతవారంలో కన్నా ప్రోత్సాహకరంగా యుంటవి. డబ్బు చేతికివస్తుంది. కాని సద్వినియోగాలకు చాలదు. 20, 21 ల్లో కొంత నిరుత్సాహాన్ని కలిగించేపరిస్థితులు వ్యాపారవృత్తుల్లో కలుగుతవి. కాని 22, 23 ల్లో మీరు ప్రయత్నించి సాధించలేని దేమీయుండదు. ఇదివరలో యున్న నిరుత్సాహం తదుపరితుంది. వారాంతంలో ప్రయాణం లాభకరం.

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో గురుబుధులు మీకు అతకూలురు. కుజాదులవల్ల కలిగే లోపం ఏమీయుండదు. కొని కుటుంబంలో గురుదేవుడు చేయవలసిన మేలు కూడా తక్కువలో అప్పటికప్పటికి సద్దుబాట్లు చేసుకుంటూ ముంగుకు పోకలుగుతారు. 24 ఉదయం వరకూ ప్రయత్నాలు దిగుదుడుపుగా యుంటవి. 24, 25, 26 ల్లో సాధించకలుగుతారు. పెట్టుబడులూ పెకౌటలూ స్పెక్యులేషన్ కొంత లాభించకలవు.

బహిస్తు అంతర్గత పైపులు, దిగిమడుగు కండి. మీకుకావలసిన కండి. 4, 5 వెంటనే విరిచి పోతాయి. క్షిప్రంగా ఉన్నా. ఏ ఇతర వారలైన 24 గంటలలో ఆశ్చర్యకరంగా పరిచేస్తుంది గ్యారంటీ ఇవ్వబడినది. రు. 7-8-0, వి. పి 1.0.0, పైపర్ రు. 24.0.0, వి. పి 1.14.0
BINAPANI OUSHADHALAYA(AP)
15-1. Morris Avenue Calcutta-33.
ప్రాప్తిస్థలము: మిర్లర్ అండ్ మిర్లర్, 157, ప్రాత్వే, మద్రాసు.

BSY-468 TEL.

మీరు పట్టణానికి వెళ్లేరోడ్డు

ఇతరు రోడ్డు మీద పోస్తున్న చిక్కటి నల్లటి పదార్థాన్నే బిటుమిన్ అంటారు శుద్రపరచని పెట్రోలియంనూనెనుంచి దీనిని తయారు చేస్తారు, రోడ్డు మీది భాగాన్ని దృఢపరచడానికి, గట్టిపరచడానికి దీనిని వాడుతారు భారతీయ గ్రామాల సంక్షేమానికి మంచి రోడ్లు అతిప్రధానం. బిటుమిన్‌తో నిర్మింపబడినరోడ్లు బరువైన బండ్ల రాకపోకల్ల రద్దీకి, తీవ్రవర్ష బారలకు ఆగగలంత దృఢంగా ఉంటాయి. నీటి పారుదల ప్రదేశాలకలకుకూడా బిటుమిన్ అతిముఖ్యం. ఎందుకంటే నీరు ఇంకకుండుటకై కాల్వల అడుగు భాగాలను, ప్రక్కలను దీనితో కప్పుతారు. కొన్ని విమానాశ్రయాలు, విమానాలుదిగే మార్గాలు బిటుమిన్‌తోనే నిర్మింపబడినవి. ఎన్నోమైళ్ల పొడుగున వేయబడిన ఇన్సులేటింగ్ కేబిల్ లోకూడా బిటుమిన్ ఉన్నది.

కనుక, ఈసారి ఎప్పుడైనా మీరు చక్కని స్థితిలో ఉంచబడిన రోడ్లపై బరువు సామగ్రిని తీసుకవెళ్లే ఎద్దు బండినిగాని, లారీనిగాని చూచినప్పుడు బిటుమిన్‌ను, బర్మా-షెల్ వారిని ఒకసారి సంస్మరించండి.

బర్మా-షెల్...
భారత జీవితంలో
ముఖ్య భాగమై యున్నది

BURMAH-SHELL...IN INDIA'S LIFE AND PART OF IT

మనకవి

(5–వ పేజీ తరువాయి)

కొనరెడు వగవుతో చిటికెనూవ శివు జేరకుయని, భృంగుడూచు త్రోట విపరున నుస్సని "ఎప్పుడైనే నేమి! ఏమిటకనియె–" అనే భావగర్భితమైన ఖండికావ్యానికి పెట్టింపు ఒక డెల్టా కాలువ, ఇనుప పడవాన్ను.

మనకవి యిల్లా తెలుసువాళ్లే హావభావాలకు, ఆశ నిరాశలకు, కష్టసుఖాలకు, సంస్కృతివిజ్ఞానాలకు, తెలుసు నీమి చెలువానికి వాగ్రూపం ప్రసాదించాడు. ఆయన కవితా ప్రవంతి గోదావరీ ప్రవంతి వంటిది.

ఆంగ్లేయ చిత్రకళా విమర్శ గ్రంథ మొకటి చదువుతూ ఇంగ్లాండులో చిత్రకళా జగత్తంతిలోను అగ్రస్థానమలంకరించిన టర్నర్, వాట్స్, కాటన్ మొదలైన శిల్పులకంటే రెనాల్డ్, గెయిన్స్‌బరో, కాన్స్టబుల్ హోగార్తు మొదలైన వాళ్ళనే ఆంగ్లప్రజ లెక్కువగా ఆదరిస్తారని తెలుసుకున్నాను. ఎంచేతంటే, ఈ 2 వ తరగతిలోని శిల్పుల చిత్రాల్లో కవలం ఆంగ్లపడుచుల అందాలు, ఆంగ్ల ప్రకృతిశోభ, ఆంగ్ల విద్యలీ విధి విశేషాలు స్ఫుటంగా రూపందాల్చి కొట్టొచ్చినట్లుంటాయి గనుకనట.

ఇట్టి ప్రవర్తన సంకుచితమైన మనస్సుకు, కాంట్లోంచి మొలిచిన దురభిమానమునకు ఋజువని విమర్శకులుకొందరు ఖండించవచ్చు. కాని అది సమంజసముకాదేరదు. ఈ సంబంధంలో సాధారణ ప్రజలు పలికిబుచ్చే మమత, మనుకారములు ప్రకృతి సిద్ధములు, పైగా ప్రపంచ శ్రేణిలోని చిత్రకారుల ఘనత తెలియకనూ కాదు, వారి యెడ ఎవ్వరును విముఖులునూ కారు.

'చాపక్రిందనీళ్ళు'

(5 వ పేజి తరువాయి)

రెండు పెలలు అవటంతోటే అసలు మనిషి కన్నీరు చేసు ఉండలేక వొదిలేసి కోర్టులో మనోవర్తికి దావాపడేయించే–ఎప్పుడు నుగాళ్ళిని నమ్మకూడదు' సావిత్రి అన్నింది.

పీతమ్మకు ఆనుక్కులు ఉంగేలు దెబ్బతిన్నట్టయ్యింది. తన స్నేహితురాలు భర్తని హోటల్లో పెట్టి తన పనిమీద సంపాదించి వచ్చింది అని పంచరం పడింది...కాని...

రామారావు చెప్పిన వాక్యాలు జ్ఞాపకం వచ్చాయి. రామారావు ఆఖరిక్కా కాఫీ త్రాగకుండా, అన్నం తినకుండా పల్లిపోవడంకు కారణంతెలీ! తినభర్త తన యింట్లో తండిలేకఅన్నం లేక, తనుకట్ట పెట్టిసింది. నిజంగా హృదయంలేని దాని లాగ ప్రవర్తించింది.

సావిత్రి—రోజూ పొంగి యువ్వనంకోసం, తన మొగుణ్ణి ప్రియుడుగా సంపాదించి కులుకుదామని యెంతి... నూర్యుడు యిప్పుడు పొడిచాడు. "సావిత్రీ — నువ్వు పల్లిపో—నీకు నేను చెయ్యెత్తి కొరుతున్నా—" ఆ ముక్కలు యెల్లాగో అంది.

సావిత్రి నిజంగా తెల్లబడింది పీతమ్మ యిల్లా అంటుందని యెప్పుడూ అనుకోలేదు—'నీతా' నువ్వా-నువ్వు కూడా—ఇల్లా అంటావు? నీకు చేసిందానికి—సరే—లే, అంతే—.

సావిత్రి పెట్లన్నీ సర్దేసింది—ఆ క్షణంలోనే- ఆ నిమిషం లోంచే—చెప్పకుండా వెళ్ళిపోయింది.

ఎప్పుడైతే వెళ్ళిందో పీతమ్మకు కన్నీరు తెచ్చి మృత్యువులోంచి బయటపడ్డట్టే తిట్టింది. రామారావు!యొక్కడికి వెళ్ళేడుకో మళ్ళీ వస్తాడా! తన చేసిన పనికి క్షమిస్తాడా! తన తెలివి తక్కువ తనాన్ని సహృదయంతో చూస్తాడా!

* * *

రామారావు వెళ్ళి దన్న పేరు గాని హృదయం హృదయంలో లేదు. పీతమ్మని గురించి యేమ్చేడు. ఎలా మారుతుందా? ఇది వరకటి పీత అవుతుందా! ఆలోచనతో, పుట్టెడు ఆశల్తోవచ్చినా—పక్కనుక్కాడు కాళీ అయిన రుచించి లేకపోయింది. ఊరంతా తిరిగేడు—స్కేర్వుదగ్గర పంతులుగారు వస్తారా? అంది రెండవ ఆట సినిమాసుంచి వెళ్ళేసరికు-సావిత్రికి ఈ మనిషికి తేడా యేముంది? సంఘం బాటు చేసుకొని.

పీతమ్మ యేమైంది? తన పుట్టింటికి వెళ్లిపోయిందా? ఇల్లు శాశం వేసి సావిత్రి ముక్కుత్రాడు లాగుతుంటే —"తీందుకు పరిగెత్తిందా?...

అనుకోకుండా పెకౌటు యింటికి తీసుకొని వెళ్ళాయి—తన గదిలో యింకా దీపం వెలుగుతూనే వుంది, కుతూహలం. ఆకేదన, కలిగే భాగ్యక్కడికి తీసుకొని వెళ్లేయి—కిటికీలోంచి మాచేడు-నీత— ఒకర్తే!—తలగడాను ఆనుకొని ఏడుస్తోంది, ఇంకోరు ఎవరైనా ఉన్నారేమో అని వెనుకు పసకట్టేయి—కొద్దిగా గుర్తుపట్టేశెబ్బం కూడా లేదు.

ఎందుకో హృదయం పొంగింది—'నీతా' నెమ్మదిగానే అన్నాడు-ఆ శబ్దం నిజంగా పీతను సరస్వతీ కురులు రుచి చూపించింది.

లేస్తూనే ఖంగారుగా—కిటికీ కేసి చూచింది "మీరా" నమ్మలేక పోయింది —త్వరగా వస్తూనే—వీధి తిలుపు తీసింది—అంతే

"తమించేరా — నేను పశువు అయిపోయాను" ఏడ్చింది—

పీతమ్మను తన చేతుల్లోకి తీసుకొన్నాటూంటే రామారావు కళ్ళు నెమ్మగిగ్లేయి—కాని ఆకన్నీళ్ళ వుప్పదనంలో ఆవియోగ కలియకలో పీతమ్మ రామారావు—యిద్దరు కూడా జన్మలో తెలియని పీయూషం ప్రపంచకం చూచేరు-

మనకవి

(5–వ పేజీ తరువాయి)

కొనరెడు వగవుతో చిటికెనూవ శివు జేరకుయని, భృంగుడూచు త్రోట విపరున నుస్సని "ఎప్పుడైనే నేమి! ఏమిటకనియె–" అనే భావగర్భితమైన ఖండికావ్యానికి పెట్టింపు ఒక డెల్టా కాలువ, ఇనుప పడవాన్ను.

మనకవి యిల్లా తెలుసువాళ్లే హావభావాలకు, ఆశ నిరాశలకు, కష్టసుఖాలకు, సంస్కృతివిజ్ఞానాలకు, తెలుసు నీమి చెలువానికి వాగ్రూపం ప్రసాదించాడు. ఆయన కవితా ప్రవంతి గోదావరీ ప్రవంతి వంటిది.

ఆంగ్లేయ చిత్రకళా విమర్శ గ్రంథ మొకటి చదువుతూ ఇంగ్లాండులో చిత్రకళా జగత్తంతిలోను అగ్రస్థానమలంకరించిన టర్నర్, వాట్స్, కాటన్ మొదలైన శిల్పులకంటే రెనాల్డ్, గెయిన్స్‌బరో, కాన్స్టబుల్ హోగార్తు మొదలైన వాళ్ళనే ఆంగ్లప్రజ లెక్కువగా ఆదరిస్తారని తెలుసుకున్నాను. ఎంచేతంటే, ఈ 2 వ తరగతిలోని శిల్పుల చిత్రాల్లో కవలం ఆంగ్లపడుచుల అందాలు, ఆంగ్ల ప్రకృతిశోభ, ఆంగ్ల విద్యలీ విధి విశేషాలు స్ఫుటంగా రూపందాల్చి కొట్టొచ్చినట్టుంటాయి గనుకనట.

ఇట్టి ప్రవర్తన సంకుచితమైన మనస్సుకు, కాంట్లోంచి మొలిచిన దురభిమానమునకు ఋజువని విమర్శకులుకొందరు ఖండించవచ్చు. కాని అది సమంజసముకాదేరదు. ఈ సంబంధంలో సాధారణ ప్రజలు పలికిబుచ్చే మమత, మనుకారములు ప్రకృతి సిద్ధములు, పైగా ప్రపంచ శ్రేణిలోని చిత్రకారుల ఘనత తెలియకనూ కాదు, వారి యెడ ఎవ్వరును విముఖులునూ కారు.

చదువు సమీక్ష

కలిజొమ్మలు: రచన: శ్రీ ఆ. వి. కృష్ణరావు; ప్రచురణ: ప్రజాసాహిత్యపరిషత్ తెనాలి; వెల 2-8-0. స్వతంత్ర వారపత్రికనుండి పునర్ముద్రితం; రచయిత ప్రస్తావనలో. 'ఇది ప్రణయగాథ కాదు; ప్రాచీనచరిత్ర గాదు; భారతీయ ధర్మ విశిష్టతాబోధకం కాదు; వ్యక్తులనుగాని, పార్టీలను కాని, వస్తున్న చిన్నికలనుగాని ఉద్దేశించి దీనినిగ్రాయలేదు. ఇంకా ఆలోచించుంటే బూజల్ వ్రాసిన "ది పవర్ ఆఫ్ ఎర్త్" అన్న రచన చూడటం మేలు...అయితే అతని రచనకంటే అనువాదం కాదు; అనుసరణమూ కాదు' అన్నారు. రచయిత ఉద్దేశించి వ్రాయలేదేమోగాని, ఈ రచనలో పార్టీలు వగైరా అన్నీ వున్నయ్; ఇది ప్రస్తుతం మన తెలుగు గ్రామాల పరిస్థితుల నన్నిటికీ కళ్లకు కట్టినట్టు చిత్రించుతున్న నవల: డాక్టర్ తో సత్యనారాయణభార్య ప్రణయగాథలాంటి, అనవసరమైన అవాస్తవికమైన కామశాస్త్ర ఘట్టాలు కత్తిరించి వేసి గ్రంథం, తెలుగుగ్రామాల వర్తమాన చరిత్రగా ఉపకరించుతుంది కూడా; తెలుగుభాషలో ఉత్పన్నమైన ఉత్తమోత్తమ గతి నవలలో లెక్కపెయదగిన గ్రంథం; సరళమైన వ్యావహారికభాషలో యెల్లరూ చదువదగిన రచన.

అమృతోపుచ్చుటలు

రచయిత: తుళ్వీర సత్యనారాయణ శర్మగారు శ్రీకాకుళము పుటలు 51. వెల తెలుపలేదు.

'మమయోనిమహద్బ్రహ్మ, తస్మిన్ గర్భం దధామ్యహంతా పాంబ్రహ్మమహద్యోనిః అహంబీజ ప్రదః పితా' ఇత్యాది భగవత్ వాక్యముల సమన్వయించి సర్వకారణాత్మకమైన చిచ్ఛక్తియే, ఈశ్వరశక్తియే మూలప్రకృతే ఉమాకాత్యాయని గౌరీకాళి హైమవతీ, లక్ష్మీ సరస్వతి, సావిత్రి త్రిపురసుందరి యిత్యాది అసంఖ్యాకములయిన నామములచే ప్రసిద్ధిగాంచినది. సంస్కృతి స్తోత్ర వాఙ్మయమువందు ఈ జగజ్జనని స్తోత్రముల స్థానము అల్పము. శ్రీ శంకర కాశీదాసాది మహాకవులు పర్యటం త్రాత్మక పర్యటుం త్రాత్మకయిన ఈ మహానుభావుని అవంతిముఖుల కీర్తించియున్నారు. తల్లిప్రేమ, కృప నిరతిశయమైనదగుటచేత ఈశ్వరుని మాతగా ఉపాసించినయెడల ఆమె పర్వసుఖములు, మోక్షము ఒప్పగుటలో ఆశ్చర్యమేమియు లేదు.

ఇప్పుడు సమీక్షకై మాకాత్యాలయమునకువచ్చిన 'అమృతోపుచ్చుటలు' అను గ్రంథము ఒక గొప్ప దేవీభక్తుని స్తోత్రరూపము, ఆశుకవితరూపము, జ్ఞాన వైరాగ్యరూపము అయిన గ్రంథము' ఇందలి 302 పద్యములు విషయమునకు తగిన గంభీరభాషలో గంభీరాశయపూరితములైయున్నవి' నీరుని శాలమైన ఛడిసే పరిపాటిగా; అందియుండి నీసాదరవాక్కులన్ మదిమనం దెద; అద్దమురేయినీమ్పరు స్వాదుగుగావ నిస్వరవిప్రపత్తిలో బడిసేవ దెడెలో పోతును; తిత్సుఖంపుటను ధూతికి లోలికి లేదుశాంతివీ, "శాకాక్కవిమేషమున్ నిరతినొందరు నిన్ను దిలంచువప్పుడే తక్కగ నామనోరథము తానును నీదు స్వయం పమాటను" యిత్యాది పద్యములు నీరి ధ్యాననిష్ఠను, ఉన్నతి సాధనాదశిను చాటుచున్నవి. ధర్మములు, విద్యాకృషిఫలము శాశ్వతత్వము, మాతృభక్తి మహిమము, పరోపకారమహత్త్వము మున్నగు వాటి విషయమై కవికి తట్టినభావములు గూడా ఈ గ్రంథములో కలవు. భక్తులు, కవులు ఆదరభావముతో పఠించి ఆనందించదగిన గ్రంథము ఇట్టి చక్కని గ్రంథమునందు అనేక అచ్చుతప్పులు దొరుట శోచనీయము.

చూపులు

రచయిత: శ్రీ కొంచల సూర్యనారాయణగారు, ఉపాధ్యాయులు, బోర్డు సెకండరీ పాఠశాల, చనుబండ. పయానూలపిడుగు, తిరువూరు తాలూకా వెల 6 అణాలు.

ఇది 14 గు పద్యములనల పంపుటి. వీటిలో కొన్ని భగవత్ పరమైనవిగాను, కొన్ని ప్రకృతిని వర్ణించునవిగాను ఉన్నవి. ఒకరచనలో వీరు విస్సన పేట గుడిలోని మందిహాస భావరవదివారవిందు' అయిన పార్వతీదేవి దివ్యదర్శనమును, వర్ణించుచున్నారు. ఒక దానిలో అరవిందుని విర్యాణమునకు అనుతాపము వల్లడించుచున్నారు. గ్రంథమంతట గాఢమైన ఈశ్వరభక్తి వెల్లువిరిసియున్నది. సాధారణ విషయములను గూడా ఆధ్యాత్మిక దృష్టిలో వర్ణించుచున్నారు. ఉన్నతభావ సంశోభితమైన చిన్న పుస్తకము.

"కాన్స్టబుల్ యొక్క ప్రకృతి చిత్రాలను చూసినతర్వాతే నేను ఇంగ్లాండు వింగిలోని మేఘమాలికల చక్కదనం కనుగొన్నా"నని 'ఒక కళాపిపాసి ప్రకటించాడు. తెలుగువాడు మిన్నులు పడ్డోట నిన్నీ, అక్కడ పుట్టిన చిరుకొమ్మయినా చేవయే అని నీన్ను నేను కవికొండల వారి కావ్యావళి చదివిన తరువాతనే తెలుసుకొన్నాను దాని సుప్రసిద్ధ ధరణీస్థలి బుట్టి, దాని గాలి పీల్చి, దాని నీరు త్రావి, దాని పంట దిని, దానిని ప్రేమించని వి తెలుగువాడున్నాడు? దానిని గూర్చియుక్తకంఠంతో పాడిన కవి కొండల గాక, తెలుగువారికి "మనకవి" అనదగిన కవి మరి యెవరు?

"విద్యా విధానం నిత్య జీవితానికి ఉపయోగపడాలి".

కృష్ణశాస్త్రిగారి సలహా: విద్యావనం గురుకుల వార్షికోత్సవంలో స్నాతకోపన్యాసం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విజయవాడ, జూలై 16: 'విద్యావనం' గురుకుల వార్షికోత్సవము మొన్న శ్రీ కొటూరు వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగింది.

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు స్నాతకోపన్యాసంలో యిలా అన్నారు:

"మనకు మాతృభాష తెలుగు. మనం అన్నిభాషల కంటె తెలుగునకు ప్రాధాన్యతి నివ్వాలి. మన జాతీయ భాషగనుక మనము హిందీని నేర్వాలి. అంతర్జాతీయంగా ఇంగ్లీషుభాష అతి ప్రధానమైన స్థానాన్ని ఆక్రమించింది కనుక మనము యీ మూడుభాషలను-మాతృభాష, జాతీయభాష, అంతర్జాతీయ భాష- తప్పక నేర్వాలి యీ మూడుభాషలను మన పాఠ్యక్రమంలో జాగ్రత్తగా- ఏ ఒక్కభాష ప్రాధాన్యతకు భంగం కలుగకుండ-యిముడ్చుకోవాలి."

"మన పాఠములు మన నిత్యజీవితమునకు ఉపయోగపడేలా జీవితానికి అన్వయంచేస్తూ, బోధింప బడాలి. అప్పుడేమనదదువులు ప్రయోజనకారులవుతవి. ఆంధ్ర సాహిత్యానికి ఒక విశిష్టతవుంది ఆంధ్ర వాఙ్మయంలో సాహిత్యసేవకులు అందరూ యించుమించు ఒకస్థాయికి చెందినవారు. అందరూ అతిరథ, మహారథులే," అని అన్నారు.

తరువాత శ్రీ తంగిరాల రాఘవరావుగారు ప్రసంగిస్తూ నిర్మాణకార్యక్రమంలోని ఒక్కొక్క భాగాన్ని ఒక్కొక్క ప్రదేశంలో అమలుజరిపే కన్న, అన్ని భాగాలను ప్రతికేంద్రంలోను అమలు జరుపవలసింది గా సూచించారు.

శ్రీ వేదుల సత్యనారాయణశాస్త్రిగారు ప్రసంగిస్తూ "మానవుడు మానవుడుగా బ్రతుకుట నేర్పుటమే" విద్యలోని అంతర్యం అన్నారు.

శ్రీ గోపరాజు రామచంద్రరావుగారు ప్రసంగిస్తూ అందం యొక్కడో వవాల్లోనూ, మరొక్కడో యుంటుందనుకొని సంఘంనుండి దూరంగావెళ్లటం తగదని అన్నారు. సంఘానికి ఆవశ్యకమైనన్ అజ్ఞానాన్ని పోగొట్టి దారిద్ర్యాన్ని తొలగించి సంఘాన్ని ఆర్థికంగా, సాంఘికంగా పురోగమింపజేయుటలోనే నిజమైనఅందంగోచరిస్తుంది అని అన్నారు.

సంఘంలో ప్రజాసేవకుల కొంతం పెరగాలని, విద్యాలయాల్లో నిజమైన సంఘసేవకులను తయారు చెయ్యాలనీ అన్నారు.

శ్రీయుతులు ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య, సుళ్ళపల్లి రామప్రబ్రహ్మంగారలు ప్రసంగించారు

'విద్యావనం' ట్రస్టీలలో ఒకరైన శ్రీ మానికొండ సత్యనారాయణశాస్త్రిగారు ఒక నివేదికను సమర్పిస్తూ, 1947 సంవత్సరం జూలై 14 నాడు అద్దె ఇంట్లో ముగ్గురువిద్యార్థులతో ప్రారంభమయిన యీ సంస్థ యీనాడు స్వగృహాలలో షుమారు 400 మంది విద్యార్థులతో పడుపబడుతున్నదని అన్నారు.

అక్కడ చదువుకొను విద్యార్థుల, చదువుచెప్పే ఉపాధ్యాయుల స్వయంకృషితో యీ సంస్థను అభివృద్ధిచేసి యీనాడు, విద్యాలయాలు, వసతిగృహాలు, పనమందిరం, గ్రంథాలయం మొదలగు సౌకర్యాలు కల్పింపబడినవని అన్నారు

ఈ సందర్భమునకుగాను ఏర్పాటు చేయబడిన ఆటలపోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు, యోగ్యతాపత్రాలు పంచిపెట్టబడినవి.

తదనంతరం విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనల అనంతరం శ్రీ సత్యనారాయణశాస్త్రిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

పోలీసు డిపార్టుమెంటు

జిల్లాపోలీసుసూపరింటెండెంటుగారి పర్సనల్ అసిస్టెంటుగారికి 26-7-52 తేదీ పా॥ 5 గంటలకు నిషేధింపబడిన బిల్లీస్ టిప్‌కాపు, విశాఖపట్నము, మహారాణిపేట(జిల్లా పోలీసు ఆఫీసు ఆవరణములో, బహిరంగ వేలములో అమ్మబడును. వేలం వరకులు విశాఖపట్నము జిల్లా పోలీసు సూపరింటెండెంటుగారి పర్సనల్ అసిస్టెంటుగారి వద్ద పొందవచ్చును.

మధిర సుబ్బన్న దీక్షితకవి ప్రణీత
కాశీమజిలీకథలు
మొదటినుండి 12 భాగములు
కాదంబరియు గాతిమీ మహాత్మ్యము
నందలి భద్రాద్రి రామచరిత్రము
పునర్ముద్రితములైనవి.
ఒక్కొక్క భాగము రు. 4/-
కాదంబరి రు. 2/-
భద్రాద్రి రామచరిత్రము రు. 1/-
మధిర శివరామకృష్ణశాస్త్రి,
పుల్లితోట నిధి : రాజమండ్రి.

గనోక్వెల్
అన్ని సెగలకు గంటలలోగుణము
ఈశ్వరఫార్మసీ రాజమండ్రి

తెల్లగా
ఉతుకబడినవి
ప్రకాశవంతముగా
ఉతుకబడినవి
ఇందుకు
సన్‌లైట్ సబ్బు
కారణము
SUNLIGHT SOAP
బాదకుండగనే బట్టలను తెల్లగాను ప్రకాశవంతముగాను ఉతుకును.
B. 186-X32 TL

క్రీస్తు మనయందున్న ఎడల మన శరీరము పాప నిమిత్తమై మృతమైనదిగాని మన ఆత్మ నీతినిమిత్తమై జీవయుక్తమైనది. మృతులలోనుండి ఏనుమునులేపిన వాని ఆత్మ మీలో నివసించిన ఎడల వాడు రాపుకు లోపైన మీ శరీరములనుకూడ మీల